ప్రారంభమైన కొంతకాలానికే...

- ప్రమాదపు అంచున ఎకో పార్క్ ఉడెన్ వ్యూ పాయింట్
- పర్యావేక్షణ లోపమే కారణం
- నిరాశకు లోనవుతున్న పర్యాటకులు

విశాలాంధ్ర-మంగళగిరి : గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభమైన మంగళగిరి ఎకో పార్కులోని ఉడెన్ వ్యూ పాయింట్ కొంత కాలానికే పాడైపోయి ప్రమాదకరంగా మారింది. దీనితో ఎకో పార్కుకు వచ్చే పర్యాటకులు పెదవి విరుస్తున్నారు. మంగళ గిరి నగరంతో పాటు విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి ఎకో పార్కుకు వచ్చే పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పార్క్‌కు వచ్చిన వారు వ్యూ పాయింట్‌పైకి ఎక్కి ప్రకృతి అందాలను వీక్షించేం దుకు ఇష్టపడుతుంటారు. శిథిలావస్థలో ఉన్న వ్యూ పాయింట్‌పై పర్యా టకులు నిలబడితే కూలిపోయే అవకాశం ఉంది. ఏదైనా ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని పర్యాటకులు కోరుతున్నారు. ఎకో పార్క్‌లో తాగునీరు అందుబాటులో ఉండడం లేదని, పార్కు వద్ద మినహా ట్రెక్కింగ్, రెండు ఉడెన్ వ్యూ పాయింట్ల వద్ద అధికా రులు తాగునీటి వసతి ఏర్పాటు చేయలేదని దాహార్తిని తీర్చుకునేందుకు తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నా మని పర్యాటకులు వాపోతు న్నారు. ఎకో పార్కులో ఉన్న షాపులో నిబంధ నలకు విరుద్ధంగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్నారని పర్యాటకులు తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర- తెనాలి : ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా, క్రీడా, యువజన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళ గిరి పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీయస్‌ఆర్టీసీ ఔట్‌సోర్సి ంగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ కోశాధికారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ కాంట్రాక్టు సుమా రుగా 7300 మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పనిచేస్తున్నా రన్నారు. థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నామని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి నేరుగా సంస్థ నుండి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అప్కాస్‌లో ఆర్టీసిని కలపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. అసోసి యేషన్ అధ్యక్షులు ముత్యాలరావు, గజపతి, కుమార్ నాయక్, గంగాం జనేయులు, మహివర్మ, అశోక్, 26 జిల్లాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

రిచా కెరోలినాకు డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కామర్స్ మరియు బిజినెస్ అడ్మిని స్ట్రేషన్ విభాగం నుంచి ఆస్ట్రేలియా నందు స్థిరపడిన కట్టుపల్లి రిచా కెరోలినా పీహెచ్‌డీ పట్టాను స్వీకరి ంచారు. డాక్టర్ బి.రాధా పర్యవేక్షణలో 'స్ట్రాటెజిక్ ప్రమోషన్ అఫ్ స్టార్టప్ ఎంటర్‌ప్రైజస్ - ఏ మార్కెటింగ్ పర్స్పెక్టివ్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఏఎన్‌యూ కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభా గం, ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ మాదాసు ఎస్తేరు సునీల, కళాశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

రాష్ట్ర గౌడ సంఘ నూతన అధ్యక్షుడి రామగోపాల్

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రముఖ న్యాయవాది వాకా రామగోపాల్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘ నూతన అధ్యక్షులుగా నియమితుల య్యారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ఓ హోటల్‌లో బుధవారం మాజీ అధ్యక్షులు చలమోలు అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన గౌడ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశంలో అందరి ఏకాభిప్రా యంతో కార్యవర్గ సభ్యుల సూచన మేరకు వాకా రామగోపాల్ గౌడ్‌ని రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌడ సంఘం నాయకులు ఐకమత్యంగా ఉంటూ గౌడ్‌ల సంక్షే మానికి పాటు పడాలన్నారు. రామగోపాల్ గౌడ్‌ని మంత్రి దుశ్శాలువతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు తాతా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వేముల వెంకటాచలం, ఫైనాన్షియల్ సెక్రెటరీ వీరంకి రంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలగాని ఆంజనేయులు, ఎంపీ గౌడ్, కామన సుబ్బారావు, జంపాని రామచంద్రరావు, మానవతా మూర్తి, గౌడ ప్రభ ఎడిటర్ డాక్టర్ తాతా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్'లో షేక్.లాల్ వజీర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆల్ ఇండియా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసి యేషన్ జనరల్ బాడీ సమావేశం రాజస్థాన్ లోని జైపూర్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అద్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్, కార్యదర్శి షేక్ నజీర్ పాల్గొన్నారు. షేక్.లాల్ వజీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో 2025, జనవరి 27 నుంచి 31వ తేదీ వరకు జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ మీట్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరూ రూ.750 చెల్లించాల్సి ఉంటుంద న్నారు. 30 ప్లస్ వయసు గల పురుషులు, మహిళలు ఈ మీట్‌లో పాల్గొనవచ్చన్నారు. అలాగే ఈ మీట్‌లో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికీ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

ఎయిమ్స్‌లో పనులు పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున కల్పించాల్సిన మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. బుధవారం మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లోని పరిపాలన భవనంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎయిమ్స్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ మధభానందకర్, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌తో కలసి ఎయిమ్స్‌లో కొనసాగుతున్న మౌలిక సౌకర్యాల పనులపై ఎయిమ్స్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎయిమ్స్‌కు 4 ఎంఎల్‌డీ వాటర్ పైపులైను పనులు, ఎయిమ్స్ విస్తరణకు స్థలాల కేటాయింపు, మంగళగిరి వైపు రహదారి విస్తరణకు, పైపులైను ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా, ఎయిమ్స్‌కు సీహెచ్‌సీ, పీహెచ్‌సీల బదలాయి ంపు తదితర పెండింగ్ అంశాలను ఎయిమ్స్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎయిమ్స్‌కు 4 ఎంఎల్‌డీ వాటర్ పైపు లైను పనులు వెంటనే పూర్తి చేసేలా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. పనులు పూర్తి అయ్యే వరకు ప్రస్తుతం వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న నీటికి అదనంగా మరింత ఎక్కువగా నీటిని అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిం చాలని ఎంటీఎంసీ అధికారులకు సూచించారు. ఎయిమ్స్ విస్తరణకు కొలనుకొండలో ఉన్న భూములను పరిశీలించి 15 రోజుల్లో పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళగిరి వైపు రహ దారి విస్తరణకు, పైపులైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులకు ఆర్ అండ్ బీ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు అటవీశాఖ అధికారు లను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. ఎయి మ్స్‌లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు తాత్కాలికంగా స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ మళ్ళింపు పనులు ఆగస్టు 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా లైన్లు అగస్టు 31 నాటికి పూర్తి చేయాల న్నారు. సమావేశంలో చర్చించిన అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనుల పురోగతిపై పదిహేను రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశిం చారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎయిమ్స్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, అకడమిక్ డీన్ డాక్టర్ శ్రీమంత్ కుమార్ దాస్, సూపరింటెండెంట్ ఇంజనీరు ఎల్‌టీ కల్నల్ రవిశంకర్ సిన్హ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నటరాజ్ ఏఆర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మీ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గిరిబాబు, డీఎఫ్ఓ ఎం.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు చిరస్మరణీయం అని గుంటూరు తూర్పు నియో జకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ కొనియాడారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు పొన్నూరురోడ్డులో ఉన్న పవర్‌పేట మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో డిజిటల్ క్లాసులకు ఆ సంస్థ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, ఎల్లి ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ ఛైర్మన్ బెల్లంకొండ శివ సహకా రంతో ఎమ్మెల్యే నసీర్ ఎల్‌ఈడీ టీవీ బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ లక్ష మంది సభ్యులు ఉన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమా జంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. పాత గుంటూరు వైకుంఠపుర స్మశాన వాటికకు ఉచితంగా రూ.15 లక్షల విలువ గల శాంతి రథం, రెండు ఫ్రీజర్ బాక్స్‌లు, వాటి సదుపాయానికి ఒక ఆటోను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు శివాజీ, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, గురువారెడ్డి, సోమేశ్వరరావు, తిరుపతి రెడ్డి, ట్రెజరర్ సాయిరాం, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

విశాలాంధ్ర-పెదనందిపాడు : విద్యార్థులకు విద్యాబుద్ధులను, క్రమశిక్షణను, నైతిక విలువలను నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తూ, ప్రతి పౌరున్ని ఒక శక్తిగా మలచి, ఉత్తమ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమై నదని అలాంటి ఉపా ధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన కొల్లా నాగేశ్వరరావు జీవితం ధన్యమని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి డి.బాలసుబ్ర మణ్యం అన్నారు. పెదనందిపాడు మండల పరిధిలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న కొల్లా నాగేశ్వరరావు పదవీ విరమణ సన్మాన మహోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏబిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జగదీశ్వర రావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కార్యక్రమ ంలో పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి-2 జాకబ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నాగేశ్వరరావు ఎంతగానో కృషి చేశారని అన్నారు. కొల్లా నాగేశ్వరరావు దంపతులను పూలదండలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యులు బి.లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యా యులు ఎస్.వెంకట శివ నాగేశ్వరరావు, అశోక స్కూల్ డైరెక్టర్ పోపూరి లక్ష్మీ నారాయణ, సురేష్ బాబు తదిత రులు పాల్గొన్నారు.

హాస్య నట చక్రవర్తి ఆకుల వెంకయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర- తెనాలి : సుప్రసిద్ధ రంగస్థల కళాకారులు, హాస్యనట చక్రవర్తి ఆకుల వెంకయ్య 39వ వర్ధంతి కార్యక్రమం నందులపేటలో గల వెంకయ్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించిన స్మారక కమిటి అభినందనీయులని గరికపాటి సుబ్బారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ చింతా మణి నాటకంలో శ్రీహరి పాత్రలో తనదైన పంచ్ డైలాగులతో హాస్యపు జల్లులు కురించారని, ఆరోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా ప్రదర్శలిచ్చి కళాభిమానుల నుండి ఎన్నో సన్మానాలు బిరుదులు పొందారని చెప్పారు. నాటి ప్రభుత్వం వెంకయ్యకు అకాడమీ అవార్డును ప్రకటించిందని చెప్పారు. కొన్ని సినిమాల్లోకూడా నటించి అభిమానుల మనసుల్లో నేటికి సుస్థిర స్థానాన్ని పొందారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్య క్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ వెంకయ్య కళాకారుడే కాకుండా మంచి హార్మోనియం విద్వాంసులని, ఎంతోమంది కళాకారులకు నటనలో శిక్షణనిచ్చి వారి పురోభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వెంకయ్య కుమార్తె చీళ్ళ వరలక్ష్మి, మనుమడు చీళ్ళ నాగేశ్వర రావు, లక్ష్మీతులసి, జ్యోతి, శివకుమారి, వినుకొండ శ్రీరామమూర్తి, సింగారావు, దంతాల కిరణ్‌కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు. కళా కారులు ర్యాలీగా విగ్రహం దగ్గరకు చేరుకొని ఆయన విగ్రహానికి పూజలు చేసి పూలదండలతో నివాళులర్పించారు.

డాక్టర్ ఉమా శంకర్‌కు 'ద్రోణాచార్య అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల బెంగళూ రులో జరిగిన సౌత్ ఈసార్ కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రథమ స్థానం సంపాదించిందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ పేర్కొన్నారు. ఈ కాంపిటీష న్‌లో డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, డాక్టర్ సుమా వర్ష, డాక్టర్ దేదీప్య పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఈసార్ ప్రతిష్టాత్మ కంగా ఇచ్చే ద్రోణాచార్య అవార్డును ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్‌కు దక్కింది. 2025వ సంవత్సరంలో డాక్టర్ పద్మలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ ప్రమోద్‌ల ఆధ్వర్యంలో సౌత్ ఈసార్ కాన్ఫరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లో జరగనుంది. మొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో కాన్ఫరెన్స్ జరగనుండటం డాక్టర్లు, ఎమ్రియాలజిస్టులు హర్షం వ్యక్తంచేశారు. ప్రత్యేక ంగా పీజీ డాక్టర్స్‌కి కొత్తగా సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ ఇస్తున్న డాక్టర్స్‌కి శిక్షణా కార్యక్రమం జరగనుంది. కార్యక్రమంలో ఈసార్ ప్రెసిడెంట్ డాక్టర్ అమిత్ పార్కి, మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ నందిత, సెక్రటరీ డాక్టర్ ఆశాబక్షి, కెఐఎస్ఏఆర్ ప్రెసిడెంట్ డాక్టర్ నివేదిత పాల్గొన్నారు.

అధికారులు మీ తీరు మారదా...? : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో డ్రైనేజి సమ స్యల పరిష్కారమే తన లక్ష్యమని అధికారులతో పదేపదే సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో పర్యటించిన కూడా అధికారుల్లో చలనం రాకపోవటం దురదృష్టకరం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. బుధవారం 21వ డివిజన్‌లో రెండో రోజు వికలాంగుల కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలు ఎమ్మెల్యేతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఖాళీ స్థలాల్లో గంజాయి సేవించి, ప్రజల మీద దాడులకు పాల్పడుతున్నారని, డివి జన్ మొత్తం పారిశుధ్య లోపం స్పష్టం కనిపిస్తున్నదని, అయినా కూడా అధికా రులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం దేనికి సంకేతమో చెప్పాలని అధికారులను నిలదీశారు. పిచ్చి మొక్కలతో నిండి, మురుగునీరు నిలిచి భయా నకరంగా ఉన్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

చెత్త తరలించే ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను పాడుబెట్టటంపై ఆగ్రహం

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడిచే తడి, పొడి చెత్తలను తరలించే ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను నగరపాలక సంస్థ వెహికల్ షెడ్డును గళ్ళా మాధవి పరిశీలించారు. 100కు పై కొత్త ఎలక్ట్రికల్ ఆటోలు వైసీపీ రంగులతో నిర్వహణ లేక నాశనం అయ్యి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే వీటి గురించి ఆరా తీశారు. వీటికి మరమ్మత్తులు చేపించివినియోగంలోకి తీసుకొనిరావాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది : శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఇళ్ళ స్థలాల పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పక్కా గృహాల అమలుకు నోచుకోక, నిధులు విడుదల కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడానికి ప్రభుత్వం వడి వడిగా అడుగులు వేస్తోందన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో పేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీకి చంద్రన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు. టీడీపీ నాయ కులు దాసరి రాజమాష్టారు, కంచర్ల శివరామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, షేక్ చిన్న బాజీ తదితరులు పాల్గొన్నారు.

ధర్మరాజుకు నివాళులర్పించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని టీడీపీ సీనియర్ నాయకులు తేలు ధర్మరాజు దినకర్మకు బుధవారం హాజరైన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య ధర్మరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నాయకులు ఆర్ధల వెంకట్రామయ్య, కోలా వీరాంజనేయులు, కాకర్ల నరసింహారావు తదితరులు ఉన్నారు.

నగర కమిషనర్‌గా హరికృష్ణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పెన్షనర్ల ఇంటి వద్దనే నూరు శాతం జరగాలని, పెన్షన్ల పంపిణీ లో ఏ సమస్య రాకుండా నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసీ) ఎస్.హరికృష్ణ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిష నర్, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతలతో పెన్షన్ పంపిణీ, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్(ఎఫ్ఏసీ) మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఆగస్ట్ 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని పగడ్బందీగా పంపిణీ చేయాలన్నారు. పంపిణీ వివరాలు ఎప్పటికప్పుడు రిపోర్ట్ పంపాలన్నారు. అలాగే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులు మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాల న్నారు. విభాగాధిపతులు, అధికారులు కమిషనర్‌కు పూలబొకేలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ శ్యాం సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఎస్పీని కలిసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా ఎస్పీగా బాధ్య తలు చేపట్టిన ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హను మంతరావు, ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా ఆఫీసు కార్యదర్శి వి.రమణ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ : కలెక్టర్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్, నేత్ర వైద్య విభాగం, ప్రసూతి విభాగాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మందుల స్టాక్ రిజిస్టర్‌తో పాటు నిల్వ ఉంచిన మందు లను పరిశీలించారు. మందుల వివరాలన్నీ ఈ-ఔషధీలో తప్పక నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న రోగులతో ఇక్కడ అందు తున్న సేవలు ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. రోగుల సంఖ్య తక్కువగా నమోదు అవుతుందని డాక్టర్లు మంచి వైద్యం అందిస్తారని భరోసా కల్పించి నప్పుడే రోగులు ఆరోగ్య కేంద్రం ద్వారా చికిత్సకు ఉపక్రమిస్తారని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలోని గర్భిణీలను గుర్తించి వారికి 100 శాతం ప్రతి నెల పరీక్షలు నిర్వహి ంచి సుఖవంతమైన ప్రసవానికి డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భిణీలను పరీక్షించే అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ చాలా కాలంగా మరమ్మత్తులకు నోచుకోవటంతో గైనకాలజిస్ట్ డాక్టర్ అందు బాటులో ఉండి కూడా వైద్య సేవలు సరిగా అందించలేకపోవడం జరుగుతుం దన్న విషయాన్ని తెలు సుకున్న జిల్లా కలెక్టర్ చరవాణి ద్వారా డీఎంహెచ్ఓతో సంభాషించారు. సమీ పంలోని గొట్టిపాడు ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిరుప యోగంగా ఉన్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను ప్రత్తిపాడు సీహెచ్‌సీకి అందించేందుకు గల అవకాశాలను పరిశీలించి వివరాలను తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఓ పి.శ్రీకర్, డీసీహెచ్ ఎస్ డాక్టర్ సుబ్రహ్మణ్య రాజు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగార్జున, తహశీల్దార్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా గొడుగులు, పరీక్ష కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యార్థి దశలో 10వ తరగతి అత్యంత కీలకమైందని, ఇందులో వచ్చిన మార్కు లను వలన వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని హోప్‌విన్ హాస్పిటల్ చైర్మన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) మహిళా అధ్యక్షు రాలు, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ షమ సుల్తాన అన్నారు. హోప్‌విన్ హాస్పిటల్ 4వ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలోని పీఎంజడ్పీ స్కూలు నందు డాక్టర్ షమ సుల్తాన విద్యార్థులకు ఉచితంగా గొడుగులు, పరీక్ష కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న ప్రతి ఒక్కరూ ఎక్కువ మార్కులు సాధించేందుకు విశేష కృషి చేయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. చదువుకోవాలన్న ఆశ ఉండి..ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారికి హోప్‌విన్ హాస్పిటల్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, గుంటూరు కొవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ చైర్మన్ పఠాన్ అల్లాబక్షు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజీవ్ రత్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులను విధుల్లోకి తీసుకోండి

- ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పదకొండు నెలల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులుగా, పీహెచ్ వర్కర్లుగా పని చేస్తూ సస్పెన్షన్‌కు గురికాబడిన 12 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా మున్సిపల్ కమిషనర్ ఎస్.హరికృష్ణను కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన కమిషనర్ ఉద్యోగులకు తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం కార్యదర్శి శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రెహమాన్, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమిత్రా దేవి, సహాధ్యక్షురాలు లీలాబాయి, రోజారాణి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ ఫస్టియర్ తరగతుల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. కుమారి యశస్వి శుభగాత్రి స్వాగత నృత్యం, దీప ప్రజ్వలనతో మొదలైన ముందుగా విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్ నిరులా బాలికలను శక్తివంతమైన, మేధోవంతులైన యువ ఇంజనీర్లుగా తీర్చిదిద్దుతూ, వారి శారీరక, మానసిక వికాసానికి అనువైన వాతావరణంలో నిర్వహించబడుతు న్నదని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పి.రాధిక మాట్లాడుతూ తమ కళాశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది విద్యార్థినులను కన్న బిడ్డల వలె భావిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నదని అన్నారు. అనంతరం వివిధ విభాగాధిపతులు తమ విభాగపు విశిష్టతను వివరించారు.

ప్రత్యేక జేసీబీలతో పూడికతీత పనులు

విశాలాంధ్ర-మంగళగిరి : డ్రెయిన్స్‌లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో కమిషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సిబ్బంది ప్రధాన డ్రెయిన్స్‌లో పూడికతీస్తున్నారు. అర్బన్ పరిధిలో నిడమర్రు రోడ్డు, 30వ వార్డు, 19వ సచివాలయ పరిధిలో ప్రక్కన కాలువలకు ప్రత్యేక జేసీబీలను ఏర్పాటు చేసి పూడికతీత పనులు చేయటం జరిగింది. పనులను వేగవంతం చేయడానికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించి నగరంలోని చిన్న, పెద్ద కాలువలు అన్ని చోట్ల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నగర పరిధిలో పలు ప్రాంతాలలో ప్రధాన కాలు వలలోనూ ప్రత్యేక జేసీబీ లతో పూడిక తీయటంతో పాటు వెంటనే సిల్ట్ తొలగించేలా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

IN THE COURT OF THE HON'BLE SMALL CAUSES JUDGE (SCCH-20) MAYO HALL AT BENGALURU

C.C.No.58867/2018

Between:Mr. DILIP KUMAR DARA C/o N. Venkaiah Aged about 34 years #3 3d B Cross, Balaji Enclave Behind SGR Residency Doddanekundi Bengaluru-37 ...**Complainant**

And:Mr. SIVAKUMAR NAKKA Aged About 34 years S/o Nakka Krishna C/o. V. Mary Door No. 5/24/12 Padison Pet, Aitha Nagar, Tenali A.P. 522201 Ph: 8790792472/9502596580 **Accused**

PUBLIC NOTICE UNDER SECTION 82 & 83 OF CRPC

WHEREAS, the Complainant herein have instituted a Complainant against the accused Mr. SIVAKUMAR NAKKA, Aged About 34 years, S/o Nakka Krishna, C/o. V. Mary Door No. 5/24/12, Padison Pet, Aitha Nagar, Tenali A.P. 522201, U/s 138 of NI Act for which required substituted services through paper publication in Vishalandra Daily news paper is hereby required to appear before this Hon'ble Small Causes Judge, Bengaluru, SCCH-20 Mayo Hall, Bengaluru on **28/08/2024 at 11.00 A.M.** in instructed person by a pleader/Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that, in case of default case will be heard and determined in your absence.

Given under my hand and seal of the court this 25th day of JULY 2024

By Order of the Court
Sd/- Sheristedar
Court of Small Causes,
Mayo Hall Unit, Bangalore

Address for service RATHNAPPA V, Advocate
Sri Raghavendra Mansion
No.24, Ground Floor, 1ST Main Road, Sheshadripuram Bengaluru-20

VVIT
VASIREDDY VENKATADRI INSTITUTE OF TECHNOLOGY
(Approved by AICTE, Affiliated to JNTUK)

ADMISSION NOTIFICATION

Applications are invited from eligible candidates for

SEATS IN CATEGORY-B (MANAGEMENT) QUOTA

S.No.	Course/Programme	Seats
1.	B.Tech Computer Science & Engineering **CSE**	144
2.	B.Tech Artificial Intelligence & Machine Learning **CSM**	108
3.	B.Tech Artificial Intelligence & Data Science **AID**	54
4.	B.Tech Artificial Intelligence **CAI**	54
5.	B.Tech Information Technology **INF**	54
6.	B.Tech Cyber Security and Block chain Technology **CIC**	36
7.	B.Tech Internet of Things **CSO**	18
8.	B.Tech Electronics & Communication Engineering **ECE**	54
9.	B.Tech Electrical and Electronics Engineering **EEE**	54
10.	B.Tech Mechanical Engineering **MEC**	36
11.	B.Tech Civil Engineering **CIV**	36

Eligibility : Candidates who have passed the qualifying examination with not less than 50% of marks in the prescribed group subjects or CGPA equivalent to 5 on a scale of 10. Application forms can be downloaded from www.vvit.net or obtained from our office and submitted duly filled at VVIT office along with application fee of Rs.2500/-. Last date for submission of application is 05/08/2024 before 04.00 p.m.

Sd/- Principal.

NAMBUR, GUNTUR, A.P, INDIA - 522 508. ✆: 99510 23336.

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY (AUTONOMOUS)
KHIT
Approved by AICTE, New Delhi. Accredited by NAAC with 'A' Grade.
NH-16, Chowdavaram,GUNTUR-522019, A.P. India. Mobile:9491073337

NOTIFICATION FOR ADMISSION
B.Tech I Year under Category- 'B' (Non-NRI) seats

Applications for admission into First year of the following B.Tech. courses under Category-B (Non-NRI) Seats may be obtained from the college office or downloaded from the college website and submit on or before **05-08-2024** in the college office.

Course	Approved intake	Category - B Seats (Non-NRI)
Civil Engineering (CE)	30	9
Electrical & Electronics Engg. (EEE)	60	18
Mechanical Engineering (ME)	30	9
Electronics & Communication Engg. (ECE)	180	54
Computer Science & Engg. (CSE)	360	108
Information Technology (INF)	180	54
Computer Science & Engg. (Artificial Intelligence & Machine Learning) (CSE (AI & ML))	180	54
Computer Science & Engg. (Artificial Intelligence & Data Science) (CSE (AI&DS))	180	54

Registration fee is Rs.1200/- non-refundable, in case of DD in favor of KHIT, Guntur or cash. College type - Non-Minority, Co-Ed. Admission forms can be obtained from college office /downloaded from our college website **www.khitguntur.ac.in.** Last date for submission of filled in applications - **05-08-2024.** Admissions will be made as per the guidelines of APSCHE.

Date : 31-07-2024 **CHAIRMAN**

KALYANI ADS

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, సంపత్‌నగర్, అప్పదాల కంపెనీ ఎదురు నందు, డోరు నెం. 25-18-43/3రు కాపురస్తులు లేటు నాదెళ్ల వెంకట నరసు ఘనాపాటి గారి కుమారుదు నాదెళ్ల నాగభూషణం (సెల్: 96429 41617) అను నేను నా పేరిట గల (పాత) పాస్‌పోర్ట్ నెం. M6763588 ఒరిజినల్‌ను బ్యాగులో పెట్టుకుని ది.25-07-2024 న టూ వీలర్‌పై వెళ్లుచుండగా సంపత్‌నగర్ సెంటర్‌లో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **KOMMANA VEERAMANI** (Old Name), W/o. **SARDAR QURSHEED ANWAR PASHA**, Resident of Door No.122-4-125, Santhi Nagar, Kantheru, Rajamahendravaram, East Godavari, Andhra Pradesh - 533105. I have changed my name as **SARDAR QURSHEED AYISHA BEGAM** (New Name) W/o. **SARDAR QURSHEED ANWAR PASHA**. Hereafter my name is known as **SARDAR QURSHEED AYISHA BEGAM** (New Name) W/o. **SARDAR QURSHEED ANWAR PASHA.**

CHANGE OF NAME

I, **PATAN SYFULLA KHAN** (Old Name), S/o. **Amanulla Khan**, Resident of Door No.22-13-109, Old Police Lane, Lalapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as **MOHAMMED SYFULLA** (New Name) S/o. **Amanulla Khan**. Hereafter my name is known as **MOHAMMED SYFULLA** (New Name) S/o. **Amanulla Khan.**

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రైతులను ఆదుకుంటాం

- ఐదేళ్లలో కాలువలపై తట్ట మట్టి కూడా వేయని వైసీపీ ప్రభుత్వం
- ఇరిగేషన్ శాఖలో పెండింగ్‌లో 18వేల కోట్లు బిల్లులు ఎన్డీఏ రైతు సంక్షేమ ప్రభుత్వం
- ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర- వినుకొండ : ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రంలోని ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేసి రైతును నట్టేట ముంచాడని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శ్రీశైలం వెళ్లి వస్తున్న మంత్రని మార్గమధ్యమైన చీకటి గలపాలెం అడ్డరోడ్డు వద్ద ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన గుండ్లకమ్మ నదిని పరిశీలించారు. అనంతరం మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 45 రోజుల్లో తాను ఉత్తరాంధ్ర పెన్నా రాయలసీమ అన్నిచోట్ల నేటి ప్రాజెకులను పరిశీలించడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలన లో జగన్మోహన్ రెడ్డి తాగునీటి ప్రాజె క్టులపై దృష్టి పెట్టింది లేదని, సమస్యలు ఉన్నచోట కనీసం మరమ్మత్తులకు కూడా కాలువలపై ఒక తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలపై డోర్లు, షట్టర్లు, రోప్స్, పరికరాలకు కనీసం గ్రీస్ కూడా వేయించిన పాపాన పోలేదన్నారు. కాలువలు పరిశీలిస్తే షెల్టు వేపుగా పెరిగి సాగునీరు, త్రాగునీరు దిగువకు చేరే పరిస్థితి ఎక్కడ లేదన్నారు, ఇలా ఇరిగేషన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసి రైతులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్రానికి నిధుల సమస్య అధికంగా ఉందని, ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో 14 లక్షల కోట్ల అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ శాఖలో 18 వేల కోట్ల బిల్లులు పెండింగ్లో ఉన్నా యని, వాడిని అధిగమించే పనిలో ఉన్నామన్నారు. ఎన్డీఏ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వ్యవసాయాన్ని రైతులను కాపాడుకునేందుకు పనిచేస్తుందన్నారు. ఎటువంటి సవాళ్లైనా ఎదుర్కొని సమస్యను అధికమిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు పక్షపాత ప్రభుత్వంకొనసాగుతుందని వివరించారు. పల్నాడు జిల్లా ప్రజలు దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తమ దృష్టికి సమస్యను తీసుకురాగా సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో కృష్ణ రివర్ బోర్డుతో చర్చించి కుడికాలువకు 5 టీఎంసీల నీటిని త్రాగునీటి అవసరాలకు విడుదల చేయడం జరిగిందన్నారు. గుండ్లకమ్మ వాగుకు, ఈపూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీటి విడుదలపై "తూము" అనుమతి కల్పిం చాలని కోరారు. గతంలో వినకొండ మండలంకనుముల చెరువు, పెద్ద కంచర్ల చెరువులకు ఏ విధంగా ఎన్ఎస్పి నుండి తూము అనుమతి ఇచ్చారో అదేవిధంగా అనుమతులు ఇప్పించాలని కోరారు. గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో అనేక గ్రామాల రక్షిత మంచినీటి పథకాలు,గిరిజన రేషన్షియల్ స్కూల్లకు మంచినీటి పథకాలు ఉన్నాయని, వేసవి సమయంలో కుళ్ళకమ్మ ఎండిపోయి త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే 36 కిలోమీటర్లు ఉన్న గుండ్లకమ్మ నదిపై చెక్ డామ్ ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు మెయిన్ కెనాల్ నుండి తూము అను మతి ఇవ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందిం చిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తప్పనిసరిగా తూము అనుమతులు కల్పిస్తామని, అంచనాల తయారుచేసి గుండ్లకమ్మ పై చెక్ డ్యాములు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీఎం చంద్రబాబు నేడు శ్రీశైలం రాక రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 1వ తేదీ గురువారం నేడు శ్రీశైలం రానున్నట్లు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శ్రీశైలం డ్యాం నుండి గేట్లు ఎత్తి నాగార్జునసాగర్ డ్యామ్‌కు నీరు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా "జలహారతి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, మీసాల మురళీకృష్ణ, కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి ,మద్దుకురాం బ్రహ్మం, టీడీపీ నాయకులు, నియోజకవర్గ రైతులు, ఎన్ఎస్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం



విశాలాంధ్ర-చిలకలూరిపేట : భారత విద్యార్థిలోకంలో స్ఫూర్తిని రగిలించి, చైతన్యాన్ని కలిగించి సంఘటితరంగా ముందుకు నడిపే చోదక శక్తి ఏఐఎస్ఎఫ్ పలువురు నాయ కులు అని కొనియాడారు. ఏఐ ఎస్ఎఫ్ చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురంలో గల భారతరత్న ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ పాఠశాల, శ్రీ చైతన్య జూనియర్ మహిళా కళాశాల క్యాంపస్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు అంతా సిద్ధం కావాలని విలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చిలక లూరిపేట నియోజకవర్గ కమిటీ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మెగావత్ సాయి నాయక్, నాయకులు కొత్తపట్నం పాతపట్నం గోపి, అన్నం శ్రీనివాస్, తెల్లబాటి సాహిత్, గుడిపల్లి జగదీష్, ఏఐఎస్ఎఫ్ ఇన్‌ఛార్జ్ బొంతా భగత్ సింగ్ తదితరులున్నారు.

రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదే

పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్

విశాలాంధ్ర-కారంపూడి : ఏపీ రాజధాని నిర్మాణం బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఆదినారాయణ ఇంటి వద్ద జరిగిన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నిధులపై స్పష్టత లేదన్నారు. ఎన్డీయే కూటమి మద్దతుతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం తో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం సూపర్ 6 గ్యారంటీలను అమలు చేయకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. కేంద్రంలో ఇండియన్ కాంగ్రెస్ పుంజుకుందని సిపిఐ మద్దతు తో బలపడిందని అన్నారు. రాష్ట్రంలో గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలు, నాయకులూ సీపీఐ బలపడేందుకు క్రియాశీలకంగా సాగాలని అన్నారు. ఈ నెల 4న నరసరావుపేటలో జిల్లా కార్యవర్గ సమావేశం, 5 వ తేదీన విస్తృత స్థాయి జెనరల్ బాడీ సమావేశం జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు. ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మండల, గ్రామా శాఖల సమావేశాలు నిర్వహించాలని, ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేయాలనీ ఆయన సూచించారు. మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సమావేశానికి నాయకులూ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. మాచెర్ల పట్టణ కార్యదర్శి ఏం బాబురావు, రెంటచింతల మండల కార్యదర్శి కే.రంగనాయకులు, పట్టణ కార్యదర్శి సురె హనుమంత రావు, పెదకొదమగుండ్ల ఏం చిన్న కోటిరెడ్డి , దానయ్య , జింకల కోటేశ్వర రావు, నూనె వెంకటేశ్వర్లు , లెనిన్ , విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆషాడ మాసం ముగింపు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో బుధవారం ఆషాడ మాసం ముగింపు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారికి ఆర్యవైశ్యులు, గ్రామస్తులు ఆషాడ మాస సారె సమర్పించారు. స్థానిక చెరువు కట్ట సెంటర్ నుంచి అమ్మవారి ఆలయం వరకు మేళ తాళాలతో శోభయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు, గ్రామస్థులు, మహిళలు జై వాసవి, జైజై వాసవి అంటూ నినా దాలు చేశారు. శోభయాత్ర అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించిన అనంతరం వాసవి అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించి ఆషాడ మాస సారె సమర్పించారు.

గంటలో ఎల్ఐసీ పాలసీ క్లైమ్ పరిష్కారం

విశాలాంధ్ర- వినుకొండ : వినుకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో గంట వ్యవధిలో పాలసీ క్లైమ్ ను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాస రావు బుధవారం పరిష్కారం చేశారు. శావల్యాపురం గ్రామానికి చెందిన చీమలదిన్నె అచ్చయ్య మృతి చెందడంతో పాలసీ చేసిన సీనియర్ ఏజెంట్, ఎండీఆర్టీ ఎస్. కోటేశ్వరరావు తక్షణమే క్లెయిమ్ ఫారాలు పూర్తిచేసి కార్యాలయంలో అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఆదేశాల మేరకు క్లెయిమ్స్ ఏవో ఆర్.రత్నరాజు, ప్రసన్న గంట వ్యవధిలో క్లైమ్ పరి ష్కారం చేయడం జరిగింది. నగదును నామిని అయిన మృతుడు సతీమణి పేరమ్మ బ్యాంకు అకౌంట్‌లో జమ చేశారు. అందుకు సంబంధించిన ఓచర్‌ను బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, ఏజెంట్ ఆధ్వర్యంలో పేరమ్మకు అందజేశారు. తన భర్త పాలసీకి సంబంధించిన క్లైమ్ నగదును వెంటనే ఇచ్చినందుకు ఎల్ఐసి అధికారులకు, ఏజెంట్ కు పేరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ సేవలు అభినందనీయం



విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఉన్నతమైన వైద్యసేవలు అందిస్తున్న రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి నిర్వాహకులకు అభినందనీయులని గ్రామస్తులు తెలిపారు. నర్సరావుపేట పట్టణానికి చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శావల్యాపురం గ్రామంలోని సచివాలయంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిభిరంలో చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన 153 మంది రోగులు పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. వారిలో 47 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారిం చారు. మిగిలిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా నర్సరావు పేటలోని రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహిస్తామని, వారికి రవాణా, భోజనం, వసతి సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పిస్తామని డాక్టర్లు తెలిపారు. వైద్య శిభిరం నిర్వహణకు పంచాయతీ కార్యదర్శి మహేందర్, గ్రామనాయకులు చెరుకూరి చౌదరి, పాలడుగు ఏడుకొండలు, పత్తిపాటి కోటిలింగం, చెవల వెంకటక్రిష్ణయ్య, పోట్లూరి ఏడుకొండలు తదితరులు సహకరించారు.

ఆగస్టు 7 వరకు 'తల్లిపాలు వారోత్సవాలు'పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తల్లిపాలు బిడ్డకు సంపూర్ణమైన పోషకాహార మని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కె.విజయలక్ష్మీ అన్నారు. డిఎంహెచ్ఓ సమావేశం నందు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ అధ్యక్షతన ఆస్టల్ రమేష్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ సౌజన్యంతో ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు వరకు జరుగు 'తల్లిపాలు వారోత్సవాలు'పై ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్త లకు అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని పై విషయాలను ఆరోగ్య కార్య కర్తలు, ఆశా కార్యకర్తలు సమాజంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.అనిత, గైనకాలజిస్ట్ సాహితీ, పీడియాట్రిస్ట్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

రేషన్ సరుకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు : కలెక్టర్



విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి తమ వంతు సలహాలు, సూచనలు అందించ వలసిందిగా సంబందిత అధికారులు, వాటాదారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయములోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాలులో జిల్లా అధికారులు మరియు స్టేక్ హోల్డర్స్ (వాటాదారులు)లతో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యములో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా సరుకులు అందుతున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సంబందిత పౌర సరఫాల అధికారులతో చర్చించి పరిష్కరించు కోవాలని సూచించారు. అదేవిధముగా మండల స్థాయి స్టాక్ పాయింట్‌ల నుండి షాపులకు సరుకు సరఫాలలో మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ పాత్ర పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సలహాలు సంబదింత వారి నుండి స్వీకరించారు. ఒక్కో చౌక ధరక దుకాణానికి ఎన్ని మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్లు ఉంటాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్లు సిబ్బంది ఎటువంటి అవకతవకలుకు పాల్పడకూడదని ఆయన సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో సరకులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రజా పంపిణీ సరకులు బ్లాక్ మార్కెట్, నిరుపయోగం కాకుండా, పొరుగు రాష్ట్రాలకు చేరకుండా రెవిన్యూ డివిజినల్ అధికారులు క్షేత్ర స్థాయిలో నిఘాలు చేపట్టాలని రెవిన్యూ డివిజినల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమములో రెవిన్యూ డివిజనల్ అధికారులు రామనా కాంత రెడ్డి, మురళీ కృష్ణ, సరోజినీ, పౌర సఫరాల శాఖ డి.యం. వరలక్ష్మి, డి.యస్.ఓ పద్మశ్రీ, జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, డి.టి.డబ్ల్యూ ఓ వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిన్నెల్లికి మరోసారి చుక్కెదురు

విశాలాంధ్ర-నరసరావుపేట: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి మరోసారి చుక్కెదురైంది. బుధవారం గుంటూరు జిల్లా కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది. పాల్వాయి గేటులో టీడీపీ ఏజెంట్‌పై దాడి, కారంపూడి సీఐపై దాడి అభియోగాలతో పిన్నెల్లి నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో జిల్లా కోర్టులో బెయిల్ కోసం పిన్నెల్లి పిటిషన్ దాఖలు చేయగా, రెండు కేసుల్లోనూ జడ్జి బెయిల్ నిరాకరించారు. గతంలో సెషన్స్ కోర్టు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్‌లో వున్నారు.

ఏపీ ఓపెన్‌స్కూల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర-కారంపూడి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియెట్ తరగతులలో సీట్ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జెడ్పీ పాఠశాల ప్రదానోపాధ్యాయులు జి అనంతశివ తెలిపారు. పదవ తరగతిలో చేరేందుకు 14 సంవత్సరములు, ఇంటర్మీడియె ట్‌లో చేరేందుకు 15 సంవత్సరములు నిండిన వారు అర్హులు అని తెలిపారు. దరఖాస్తులకు చివరితేదీ ఈ నెల 27 వరకు ఉందని, 200 రూపాయాలు ఆలస్య రుసుముతో వచ్చే నెల 4వ తేది వరకు అవకాశం ఉందని తెలిపారు. వివరాలకు జెడ్పీ పాఠశాల హెచ్ ఎం అనంతశివ 9492689472, గోవింద్‌నాయక్ 9492081986 సంప్రదించాలని తెలిపారు.

ఫించన్లు పంపిణీకి సర్వం సిద్ధం

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇంటీవద్దకే పంపిణీకీ సర్వం సిద్ధం చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జి.లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ, డప్పు కళాకారులు, ఒంటరి మహిళా, దయాలసిస్ సంబంధించి మొత్తం 6815 మంది ఫించన్లకు గాను రూ.2,90,75,000ల ఫించన్ సొమ్మును విధులు నిర్వహిస్తున్న 96 మంది సచివాలయ, వీఆర్వో, వీఆర్ఏలు గురువారం ఉదయం 5 గంటల నుంచే ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందని, ఆరు గురు పర్యవేక్షణాధికారులు ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తారని ఆయన తెలిపారు.

నరసరావుపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-నరసరావుపేట: సమస్యల్ని దగ్గరుండి చూసిన వారికే దాని లోతు తెలుస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు నిరూపించారు. నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి మురుగు కాలువల్లో దిగారు. డీ సిల్టేషన్ కార్యక్రమంలో భాగంగా కాలువల్లోని మురుగు తొలగించారు. బ్లీచింగ్ చల్లారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహించారు. బుదవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పట్టణంలోని 1వ వార్డు నుండి 5వ వార్డు పరిధిలోని చంద్ర బాబు నాయుడు కాలనీ, ఐలా బజార్, నిమ్మతోట, పనస తోట, క్రిష్టియన్ పాలెం పరిధిలో 300 మంది శానిటేషన్ సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాధి రావడం కంటే..రాకుండా చూసుకోవడమే ముఖ్యమన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు దోమల పై దండయాత్రపేరుతో వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ చూపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఆ పథకాన్ని కొనసాగించకపోగా, హేలన చేసి నిలిపివేశారు. ఫలితంగా వ్యాధులు వ్యాపించి, ప్రజలు అవస్థలు పడ్డారు. దోమలు భరించలేక ముప్పుతిప్పలు అనుభవించారు. కానీ నేడు మరోసారి చంద్రబాబు స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో దోమల పై దండయాత్ర చేసేందుకు సిద్దమయ్యామన్నారు. మురుగు అనేది లేకుండా చేసి చూపిస్తామన్నారు. వ్యాధుల నివారణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ బి కనకారావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు రాజు మరియు నాయక్, వార్డు సచివాలయం సెక్రటరీలు, టీడీపీ నాయకులు కొట్ట కిరణ్, క్రాంతి పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ వాకర్స్‌కి దోమల బెడద

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండల పరిషత్ కార్యాలయం గ్రౌండ్‌లో పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్ వద్దకు ఆరోగ్య రక్షణకు వాకర్స్ తెల్లవారుజామునే వాకింగ్ చేస్తూ, అలాగే ఫిట్‌నెస్ కోసం ఆ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జిమ్ చేస్తూ ఆహ్లాదకరమైన ఆనందాన్ని అనుభవిస్తున్న తరుణంలో ఆ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండి, దోమల బెడదతో వాకర్స్ ఇబ్బందిపడుతున్నారని వారు వాపోతున్నారు. అసలే వర్షాకాలం దోమల కాటు వలన డయేరియా వచ్చే ప్రమాదం ఉన్నందున సంబంధిత అధికారులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసినదిగా వాకర్స్ కోరుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఎండీఓ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, అలాగే ప్రస్తుతం తాత్కాలికంగా తహశీల్దార్ కార్యాలయం కూడా ఉన్నందున ప్రభుత్వ అవసరాల రీత్యా అనేకమంది రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. కావున సంబంధిత అధికారులు ఆ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వాకర్స్ కోరుతున్నారు.

విద్యార్థులకు స్టేషనరీ వస్తువుల పంపిణీ



విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు ఎంపీపీ హెచ్‌డబ్ల్యూ స్కూల్‌కు స్నేహ హస్తాలు ఫౌండేషన్ డిజిటల్ టీవీ, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ఆట వస్తువులు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ నెల్లూరు రమేష్, పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నెల్లూరు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సర్పంచ్ గుడిపూడి రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి స్నేహ హస్తాల వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని అన్నారు. నరసరావుపేట నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నెల్లూరు రమేష్ రూ.15 వేల విలువ గల బీరువాని పాఠశాలకు బహుకరిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు దర్శి నిర్మల డిజిటల్ టీవీ కోసం రూ.6 వేలు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తాలు ఫౌండేషన్ కోఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు, ఉపాధ్యా యులు అనిత, న్యామతుల్లా, బెల్లం వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా అమ్మవారు

విశాలాంధ్ర-అమరావతి : పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నూతనంగా ఎంపికైన దేవస్థాన కళ్యాణ మండపం కమిటీ వారి సారధ్యంలో ఆషాడ ఏకాదశిని పురస్కరించుకుని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారును శాకంబరిగా అలంకరించి బుధవారం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అమ్మవారిని చూడటానికి భక్తులు అధిక సంఖ్య విచ్చేశారు. గౌరవాధ్యక్షుడు పొరేపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాసరావు, కొప్పు రావూరి గణేష్, పులిపాటి పవన్ కుమార్, చేగు కేశవలు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలు అందజేశారు.

సారె సమర్పణ: అమరావతి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పొరేపల్లి పుష్పలత ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. సెక్రటరీ మద్ది దివ్య, ట్రెజరర్ కోట రాజేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ చేగు వరలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ వజినేపల్లి భారతి, చేగు దివ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వెంకటరావును కలిసిన ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ పారిశ్రామికవేత్త తాడిశెట్టి వెంకటరావును ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)అధ్యక్షులు షేక్ ఖాజావలి బుధవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో మిత్రులుగా ఉన్న సమయంలో వారు చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయ రంగంలో జరుగుతున్న వివిధ పరిణామాలు గురించి కూడా చర్చించుకున్నారు. అనంతరం షేక్ ఖాజావలి మాట్లాడుతూ మంచి మనసున్న స్నేహితుడు తాడిశెట్టి వెంకటరావు అని అన్నారు. సేవా భావం కలిగిన తత్పరులు అని కొనియాడారు.

వాడివేడిగా సాగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోకుండా వేసుకున్న అనధికార అంతస్తులు, సాగునీరు సరఫరా చేయకుండా పన్ను చెల్లించాలని నోటీసులు ఇవ్వడంపై చర్చించాలని తేదీపా కౌన్సిలర్స్ పట్టుపట్టారు. దీనిపై వైకాపా సభ్యులు వారిపై ఎదురు దాడికి దిగారు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వివాదం జరిగి సభలో గందరగోళం నెలకొంది. బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వాడివేడిగా సాగింది. సమావేశంలో 36అంశాలను సభ్యులు ఆమోదం తెలిపారని ఒక అంశం వాయిదా పడిందని ఛైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, వైస్ ఛైర్మన్, మాలేపాటి హరిప్రసాద్, నాగమణి, కౌన్సిల్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

6 గంటలకే పెన్షన్ పంపిణీ



విశాలాంధ్ర-నూజెండ్ల : మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీదారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటలకు మొదలుపెట్టి సాయంత్రం 7 గంటలకు 99 శాతం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. పెన్షన్ కంపెనీ కార్యక్రమంలో ఎవరు అలసత్యం వహించవద్దని, ఆన్‌లైన్‌లో చూపించిన ప్రతి లబ్దిదారునికి పింఛను పంపిణీ చేయాలని తెలియ జేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్, రవిచంద్ర పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు

విశాలాంధ్ర-మాచర్ల : మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. టీడీపీ స్టేట్ మైనార్టీ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం వెల్దుర్తి మండల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే జేబీఆర్ మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులు క్రీడలు పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలున్నాయన్నారు. మొదటి బహుమతి పల్నాడు ఓవర్సీస్ జట్టు రూ.1,33,318లు నగదు బహుమతి గెలుచుకోగా రెండవ బహుమతి ఎస్ఆర్ తండా జట్టు రూ.93,318లు, మూడవ బహుమతి పెద్దారెడ్డి జట్టు రూ.63,318లు, నాలుగవ బహుమతి నరేంద్ర 11 జట్టు రూ.33,318లు గెలుచుకు న్నారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రాజుకు రూ.10 వేల నగదుతో పాటు బెస్ట్ బ్యాట్స్‌మెన్ క్రింద ఇంగ్లీష్ విల్లో కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. బెస్ట్ బౌలర్‌గా ఎన్నికైన కోటికి అడిడాస్ షూస్ అందజేశారు. కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, సయ్యద్ అన్వర్ భాష, జూలకంటి చిరంజీవి రెడ్డి, పులుసు ప్రతాపరెడ్డి, పంగు లూరి పుల్లయ్య, రామాటాకీస్ జానీ, గోరంట్ల ధీరజ్, దొండపాటి శివ నాగు, గోరంట్ల శ్రీ వాత్సవ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు



విశాలాంధ్ర-శావల్యాపురం : అడవి పేరంటాలమ్మ దేవాలయంలో చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్లు ఎస్సై చల్లా సురేష్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ శానంపూడి శివారు బొందిలిపాలెం గ్రామంలోని అడవి పేరంటాలమ్మ దేవాలయంలో గత సోమవారం అర్ధరాత్రి జరిగిన చోరి కేసులో దొంగతనం చేసిన బల్లికురవ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తన్నీరు నరసింహారావు, బొల్లాపల్లి మండలానికి చెందిన గోగు నరసింహారావు, వినుకొండకు చెందిన కత్తి మురళిలను అరెస్టు చేసి నిందితుల నుంచి సీసీ కెమెరాలు, డీజే బాక్సులు, కొంత నగదు, వెండి పట్టీలు, బంగారు ఉంగరం, పల్సర్ బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జీ తెలుగు సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ మన రాజమండ్రి, విజయవాడలో!

విశాలాంధ్ర-గుంటూరు: విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోందన్నారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోందన్నారు. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చన్నారు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయన్నారు. రాజమండ్రిలో ఆగస్టు 03న కలామ్ జూనియర్ & డిగ్రీ కాలేజ్, కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్, మెయిన్ రైల్వేస్టేషన్ ఎదురుగా, ఆగస్టు 04న విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ &సైన్సెస్, గురునానక్ కాలనీ, పటమట హైస్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపంలో ఆడిషన్స్ జరగనున్నాయన్నారు. వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించాలన్నారు. ఔత్సాహికులు ఆగస్టు 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చు కోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కి వాట్సాప్ లేదా ztsaregamapa@zee.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చన్నారు.

పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పాఠశాల మేనేజ్‌మెంట్ నూతన కమిటీల కొరకు ఈనెల 1వ తేదిన ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంఈవో1,2 కాంతారువ, రవికుమార్‌లు తెలిపారు. బుధవారం మానవ విద్యావనరుల కేంద్రం నందు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. గత కమిటీల పదవికాలం ముగిసినందున ఈ నెల 8వ తేదిన కమిటీ సభ్యుల ఎన్నిక నిర్వహించేందుకు అన్ని పాఠశాలలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 5వ తేదిలోపు అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్క రిస్తామన్నారు. 8వ తేది ఉదయం 7గం॥లు నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు సభ్యులను ఎన్నుకుంటారన్నారు. సభ్యుల ఎన్నిక చైర్మన్, సభ్యులు ఎనన్నుకుంటారని తెలిపారు.

ఆర్టీసీ డిపో అభివృద్ధికి డీఎం కృషి అభినందనీయం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బుధవారం ఉద్యోగ విరమణ చేసిన మంత్రు నాయక్‌ను సూపర్ వైజర్ అసోసియేషన్, వివిధ యూనియన్ నాయకులు శాలువా లతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ట్రాఫిక్ డీజీ నాయక్ మాట్లాడుతూ డిపో మేనేజర్‌గా మంత్రు నాయక్ బాధ్యతలు చేపట్టిన సుమారు రెండున్నర సంవత్సరాలలో డిపోను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గ్యారేజీ ఏఎంఎఫ్ ఎస్.శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ శర్మ, సీసీఎస్ డెలికేట్ బి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SRIDHAR KARNATI** S/o **SIVA RAO KARNATI,** aged about 41 years, resident of Dharanikota village and Amaravathi Mandal, Palnadu District, do hereby solemnly affirm and state as follows: Originally my Father's name is **"KARNATI SIVA RAO"**, My Father's Aadhar card **203957787567** stands his name as **KARNATI SIVA RAO** but in my Army Air Defense records stands my father's name is **"SIVA RAO"**. The two names belongs to one person i.e. my father. Hence my father's name is **"KARNATI SIVA RAO" @ SIVA RAO.**

CHANGE OF NAME

I, **SRIDHAR KARNATI S/o SIVA RAO KARNATI** aged about 41 years, resident of Dharanikota village and Amaravathi Mandal, Palnadu District, do hereby solemnly affirm and state as follows: Originally my mother's name is **"KARNATI PRABHATA LAKSHMI"**, My Mother's Aadhar card 810576956086 stands her name as **"KARNATI PRABHATA LAKSHMI"** but in my Army Air Defense records stands my mother's name is **"PRABHATA LAXMI"**. The two names belongs to one person i.e. my mother. Hence my mother's name is **"KARNATI PRABHATA LAKSHMI @ PRABHATA LAXMI.**